TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666


మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 136 ISSUE NO : 136 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, అక్టోబర్ 24 2025 Friday,october,24,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

## ఇద్దరు పిల్లల
# నిబంధన రద్దు



### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

- ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!
- పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు
- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం
- త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం




**హైదరాబాద్,అక్టోబర్23 :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు మిగతాది 2లో...

## అందరూ కలసికట్టుగా
# ప్రచారం చేయండి



- భారీ మెజార్టీతో.. సునీత గెలవాలి
- వచ్చే 15 రోజులు కీలకం
- ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కీలకనేతలతో భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యూహంపై చర్చ

**హైదరాబాద్ :** రాబోయే 15 రోజులే కీలకమ ని, నేతలందరూ అందర్శిన మన్వయం చేసుకుంటే ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని గులాబీ దళపతి కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేప థ్యంతో కేసీఆర్ ఎర్రవల్లిలో పలువురు పార్టీ నేతలతో గురువారం సమావేశమ య్యారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాక రావు. మిగతాది 2లో...

# వీడిన ఉత్కంఠ..

### బీహార్ మహాకూటమి
### ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్



- సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన
- రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన
- కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన
- కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

**బీహార్ :** రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. మిగతా 2లో..

## రేవంత్ పాలనలో
# దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్23 :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. మిగతా 2లో...

## గ్రూప్-1 పరీక్షను
# రద్దు చేయించండి

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

### నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను



2లో.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

### ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు



**మెల్‌బోర్న్,అక్టోబర్23** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. మిగతా 2లో..

# మంత్రితో వివాదం



## తెలంగాణ ఐఏఎస్ రాజీనామా

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ
- మంత్రి జూపల్లి కృష్ణారావుతో లిక్కర్ హెూలోగ్రామ్ టెండర్లపై తీవ్ర విభేదాలు
- రిజ్వీ వీఆర్ఎస్‌ను తిరస్కరించాలంటూ సీఎస్‌కు మంత్రి జూపల్లి లేఖ
- మంత్రి అభ్యంతరాలను పట్టించుకోకుండా వీఆర్ఎస్‌ను ఆమోదించిన ప్రభుత్వం
- రిజ్వీ స్థానంలో ఎం. రఘునందన్ రావుకు పూర్తి అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,అక్టోబర్23 :** తెలంగాణ ప్రభుత్వంలో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి, మంత్రికి మధ్య జరిగిన తీవ్ర వివాదం ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో తలెత్తిన విభేదాల కారణంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ తీసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, మిగతా 2లో..

## నవంబర్ 1 నుంచి కొత్త
# నామినేషన్ రూల్స్..

### మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!


- నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు
- ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం
- నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు



2లో.

# తక్షణ సహాయ చర్యలు

- వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...
- దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష
- తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**దుబాయ్ :** రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలకఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో..

# మంత్రితో వివాదం... ఉద్యోగానికి తెలంగాణ ఐఏఎస్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

దీని వెనుక లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ల వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**వీఆర్ఎస్‌ను అడ్డుకోవాలని మంత్రి ప్రయత్నం**

మద్యం సీసాలపై అతికించే హై-సెక్యూరిటీ హోలోగ్రామ్‌ల టెండర్ల ప్రక్రియను రిజ్వీ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. దీనివల్ల పాత వెండర్‌కే ప్రయోజనం చేకూరిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో రిజ్వీ తీరు తీవ్ర తప్పిదమని, క్రిమినల్ చర్యలకు ఆస్కారం ఉందని పేర్కొంటూ, ఆయన వీఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించాలని కోరుతూ మంత్రి జూపల్లి స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) బుధవారం లేఖ రాయడం కలకలం రేపింది. అయితే, ప్రభుత్వం మంత్రి అభ్యంతరాలను పక్కనపెట్టి రిజ్వీ వీఆర్ఎస్‌ను ఆమోదించింది. ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల కమిషనర్ ఎం. రఘునందన్ రావుకు రెవెన్యూ (వాణిజ్య పన్నులు %ఌ% ఎక్సైజ్) శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

**వివాదానికి నేపథ్యం ఇదే**

నకిలీ మద్యం, అక్రమ రవాణా, ఎక్సైజ్ పన్ను ఎగవేతను అరికట్టేందుకు హోలోగ్రామ్‌లు కీలకం. వీటి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని గత ఏడాది ఆగస్టు నుంచే తాను రిజ్వీకి సూచిస్తున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అయితే, సెప్టెంబర్‌లో రిజ్వీ టెండర్ల నిపుణుల కమిటీని పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించడమే కాకుండా, ఛైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినా, రిజ్వీ ఆ ఫైలును మంత్రిని కాదని నేరుగా ముఖ్యమంత్రికి పంపడంతో వివాదం ముదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 23 కంపెనీలు బిడ్లు దాఖలు చేసినా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో, ఈ ప్రతిష్టంభన నడుమ రిజ్వీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

**రాజకీయ రంగు పులుముకున్న వివాదం**

ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని, దానికి అధికారులు భాగస్వాములు కాకపోవడంతో వారిని వేధిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రి జూపల్లి చెప్పిన మాట వినలేదన్న కోపంతోనే రిజ్వీ వీఆర్ఎస్‌ను కూడా అడ్డుకోవాలని చూశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాల్లో భాగస్వాములైతే గతంలో కొందరు అధికారుల మాదిరిగా జైలుకు వెళ్లాల్సి వస్తుందని తెలిసే అధికారులు పదవుల నుంచి తప్పుకుంటున్నారని కేటీఆర్ గురువారం వ్యాఖ్యానించారు.

# బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్

(మొదటి పేజీ తరువాయి)

పాట్నాలోని మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహనీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు.

"తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం" అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు.

సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లాట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లాట్ ప్రకటించారు.

తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఇటీవలే నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న గ్రూప్-1 పరీక్షపై తీవ్ర దుమారం రేగింది. ఈ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం సంచలనంగా మారింది. గ్రూప్-1 నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించారని ఆమె తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కవిత తన లేఖ ద్వారా సీజేఐని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో కవిత ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు కవిత వెల్లడించారు. ప్రశ్నాపత్రాల అనువాదంలో (ట్రాన్స్‌లేషన్) లోపాల వల్ల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సమాధాన పత్రాలను సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, దీంతో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్ పరీక్షకు మరో హాల్ టికెట్ నంబర్ కేటాయించడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# తక్షణ సహాయ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు, కీలక నేతలు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేసీఆర్ వారితో చర్చించారు. ప్రస్తుతం స్తుతం నియోజ నియోజకవర్గంలో నెలకొన్న పరి ణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలు చర్చించారు. కొన్ని రోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు నియో జకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కొత్తగా పార్టీలో చేరికలు, ప్రచారవ్యూహం అంశాలను కెసిఆర్‌కు నేతలు వివరించారు.

**ప్రచారం ఉధృతం చేయాలి..** ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నికల గడువు దగ్గరపడుతున్నందున ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నందున, ఆ ప్రభావం ఉప ఎన్నిక ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రచారం, పోలింగ్ రోజు వ్యూహం, బూత్ మేనేజ్ మెంట్ వంటి అంశాలపై ముఖ్య నేతలకు కేసీఆర్ గా దిశానిర్దేశం చేశారు. ఇది ఇలా ఉంటే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఉప ఎన్నిక లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు.

# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ. 3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి.

# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..


**మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!**

**నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు**

**ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం**

**నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు**

బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక



మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది.

ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది.

## అంగన్వాడీ సెంటర్లకు కుర్చీలు డొనేట్ చేసిన మాజీ సర్పంచ్ మరియు పార్టీ అధ్యక్షులు





**నమస్తే భారత్:-కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని లింగ్యాతండా(బి) గ్రామపంచాయితీ పరిధిలో స్థానిక మాజీ సర్పంచ్ గుగులోతు రాంలాల్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయితీ పరిధిలో గల రెండు అంగన్వాడీ సెంటర్లకు 10 కుర్చీలు బహుకరించారు.మొదటి అంగన్వాడీ సెంటర్ కు మాజీ సర్పంచ్ శ్రీ గూగులోతు రాంలాల్ నాయకు 5 కుర్చీలు దానం చేయగా, రెండవ అంగన్వాడీ కు స్థానిక బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీ మాలోత్ రవికుమార్ నాయక్ దానం చేశారు. ఈ కార్యక్రమంలో బలపాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నామ సైదులు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొయ్యాల నాగేశ్వర్ రావు గారు, లింగ్యాతండా(బి) గ్రామ మాజీ వార్డు సభ్యులు, భుక్య నాగేష్, మాలోత్ మోహన్, మాలోత్ లక్ష్మణ్, బానోతు చందర్, మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ దేవేందర్, వార్డు సభ్యులు భుక్య రవి, మాలోత్ సంతోష్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు సెట్రామ్, వీరన్న, సదర్లాల్, సురేష్, శ్రీకాంత్, అనిల్, వెంకన్న, అశోక్, తేజ్య, హరిలాల్, కిషన్ నాయక్లతో పాటు అంగన్వాడీ టీచర్లు దేవమణి, కుమారి, ఆయాలు విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు



**నమస్తే భరత్,, 23/10/ 2025/నారాయణపేట :**జిల్లామక్తల్, బీసీలకు 42.శాతం రిజర్వేషన్లు చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు అమలయ్య వరకు ఉద్యమిస్తాం. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. కె. రామాంజనేయులు గౌడ్ గారు. ఈ సందర్భంగా రామాంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ. 23-10-2025. ఈరోజు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా. బీసీఐక్య వేదిక శ్రేణులు రాజ్ భవన్ ముట్టడికి వెళ్లకుండా. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మక్తల్ పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయడం బీసీఐక్య వేదిక తీవ్రంగా ఖండిస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పైన 42 శాతం రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే. ఇలా బీసీ ఉద్యమ నాయకులను అరెస్టు చేయడంఏంటి అని వారు ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రంలో బీసీల హక్కుల కొరకై రిజర్వేషన్ల అమలుకై బీసీలు ఎవరు పిలుపునిచ్చిన ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వారు మాట్లాడారు అరెస్ట్ అయిన వారిలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి.జి. రంగప్ప యాదవ్ గారు. నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్ గారు.మక్తల్ నియోజకవర్గ యువత అధ్యక్షులు.ఆశోక్ గౌడ్ గారు. మక్తల్ మండల అధ్యక్షులు. వి. రవికుమార్ గారు. తదితరులను ముక్తల్ పోలీస్ చంద్రిక అరెస్టు చేయడం జరిగింది

## రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన పత్తిని తీసుకుని వచ్చి సరైన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం నిడుగుర్తి రైతు వేదిక లో పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు పత్తిని ఎండబెట్టి తేమ 8 నుండి 12 శాతం మధ్యలో ఉన్న పత్తిని తీసుకొని వెళ్ళాలన్నారు. అత్యధికంగా 8 శాతం తేమ ఉంటే రూ.8110 కు అంతకుమించి పెరిగే ఒక్కొక్క శాతానికి 81 రూపాయలు ధర తగ్గుతుందన్నారు. అలాగే ఏఈఓ లాగిన్ లో మొబైల్ నెంబరు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. రైతుబంధు లాగిన్ లో రైతు మొబైల్ నెంబరు ఒకటే డైరెక్ట్ గా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చనీ, రైతులకు అమ్మకాలు సులభతరం అయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. సదస్సులో వరి కొనుగోలు గురించి కూడా అవగాహన కల్పించారు జరిగింది. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల తహసిల్దార్ చింత రవి, , మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి , ఎంపీడీవో,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

## పంటలకు వాతావరణ ఆధారిత బీమా సౌకర్యం కల్పించాలి



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :**కరువు,అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు పంటలు నష్టపోయినప్పుడు ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పత్తి, వరి ,మొక్కజొన్న,కంది మరియు వేరుశనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా సౌకర్యం కల్పించాలి అని తెలంగాణ ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు.వారు నిన్న సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు పడిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజ్వార్ లో తాయప్ప,రమేష్ పొలాలు వర్షం కారణంగా పూర్తిగా భూమిపై పడిపోయిందని తెలిపారు.వర్షం నీళ్లు పొలంలో నిలవడం వలన మొత్తం వడ్లు మొలకలు వచ్చే ప్రమాదం ఉంది అని తెలిపారు.చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే పాడవుతుంటే కన్నీటి మున్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను ఇలాంటి పరిస్థితుల నుండి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. ఈ సంవత్సరం పత్తి పంటలు అధిక వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులకు కొంతయినా వరి పంట ఊరట ఇస్తుందని అనుకుంటే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట నేల మట్టం అవుతుంటే గోడో అని ఏడుస్తున్నారని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో రైతులను ఆదుకోవడం కోసం పంట నష్టపరిహారం మరియు పంట బీమా సౌకర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## బిక్షం గౌడ్ ను పరామర్శించిన వాకర్స్ సభ్యులు



**నమస్తే భారత్ :-తొర్రూరు :**తొర్రూరు పట్టణానికి చెందిన వాకర్స్ సభ్యుడు తాళ్లపల్లి బిక్షం గౌడ్ తల్లి తాళ్ల పెల్లి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.యతి రాజారావు పార్కు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ బృందం శుక్రవారం కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. పరామర్శించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కోశాధికారి మాదాసు రాములు, ఉపాధ్యక్షులు కిన్నెర యాకయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పెరుమాండ్ల రవి గౌడ్,గౌరవ సలహాదారులు రాయిశెటి వెంకన్న, బోడ బాలాజీ నాయక్, మోడం సోమ నర్సయ్య, ఎనగందుల శ్రీనివాస్, రాయిశెటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్మల్ పోలీసుల సరికొత్త ప్రయత్నం
- ప్రతిభ కలిగి ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్న ఇరవై మంది హెూంగార్డుల పిల్లలకు నవీన్ గోల్డ్ బ్రదర్స్ వారి సౌజన్యంతో ఆర్థిక సహాయం



















**హైదరాబాద్,అక్టోబర్23 :**
నిర్మల్ జిల్లాకు చెందిన పోలీస్ కుటుంబంలో జన్మించిన నవీన్ స్థాపించబడిన నవీన్ గోల్డ్ బ్రదర్స్ వారు ఒక్కో విద్యార్థికి చదువులకు ఉపయోగపడేలా 10,000 రూపాయల సహాయం చేయడానికి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చారుపోలీస్ అమరవీరుల స్మారక దినం" వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో " జిల్లాలోని హెూం గార్డు కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన 20 మంది విద్యార్థులకు, గతంలో చనిపోయిన హెూం గార్డుల యొక్క ప్రతిభావంతులైన పిల్లలకి,ఒక్కొక్కరికి ?10,000 రూపాయల విలువైన చెక్కులను జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో, నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యం వారు అందజేశారు.ఇందులో జాదవ్ దివ్య అనే విద్యార్థినీ లో 485 మార్కులు సంపాదించి, ప్రస్తుతం చదువుతుంది.ఆర్.లావణ్య అనే విద్యార్థినీ ఇంటర్మీడియట్ లో గ్రేడ్ సంపాదించి ఐఐటి మొదటి సంవత్సరం చదువుతుంది. ఇంకొక విద్యార్థిని మెంగ అనన్య 8 వ తరగతి లో సీటు సంపాదించింది. ఆరుగురు విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ప్రస్తుతం చదువుతున్నారు.ఒకరు ఒకరు ఫార్మసీ,ఒకరు డిగ్రీ, 8 మంది విద్యార్థులు లో మెరిట్ గ్రేడ్ సంపాదించి ఇంటర్ చదువుతున్నారు.

**■ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల, మాట్లాడుతూ...**

మా "పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా పేద కుటుంబాలకు చెందిన సిబ్బంది ఉన్నారు. వారిలో చాలా మంది పిల్లలు ప్రతిభావంతులు, కష్టపడి చదువుకుంటున్నారు. అలాంటి పిల్లల ప్రతిభను గుర్తించి, వారు ఉన్నత విద్యలో మరింత రాణించేందుకు ఈ ప్రోత్సాహాన్ని ఇవ్వడం జరిగింది.వారి తల్లిదండ్రులు ప్రజల భద్రత కోసం రాత్రింబగళ్లు కష్టపడుతుంటే, ఆ కుటుంబాల పిల్లలకు ఈ ఆర్థిక సహాయం ద్వారా మనం చిన్న సాయం చేసినా, అది వారి భవిష్యత్తు నిర్మాణానికి దోహదం చేస్తుందని తెలిపారు.ఈ గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చి, పేద పోలీస్ కుటుంబాల పిల్లలకు ఆర్థిక సహాయం చేసిన నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలియ జేశారు.

**■ నవీన్ జ్యూవెలర్స్ యజమాని మాట్లాడుతూ**

"నేను ఒక పోలీస్ కుటుంబానికి చెందిన వ్యక్తిని. చిన్నప్పటి నుండి పోలీస్ వాతావరణంలో పెరిగిన కారణంగా, మా పోలీస్ సిబ్బంది ు కానిస్టేబుళ్లు, హెూం గార్డులు ు ఎదుర్కొనే కష్టాలు, బాధలు నాకు బాగా తెలుసు. అందుకే మా పోలీసులు కుటుంబాల పిల్లలను ప్రోత్సహించాలనే ఆలోచనతో, జిల్లా ఎస్పీ మేడం గారితో చర్చించి ఈ ఆలోచనను అమలు చేశాను అని తెలియ జేశారు.ఈ సందర్భంలో పోలీస్ పిల్లల్లో ఒకరు మాట్లాడుతూ... ఇప్పటి వరకు ఎవ్వరు కూడా మాకు ఇలాంటి సహాయం చేయలేదు, ఎస్పీ మేడం గారికి ఇంత గొప్ప ఆలోచన రావడం చాలా సంతోష కరమైన విషయం అని, "ఈ ప్రోత్సాహం మాకు ఎంతో ఆత్మవిశ్వాసం కలిగిస్తోంది. మా తల్లిదం డ్రుల త్యాగం వృథా కాకుండా చదువులో మెరుగుపడేందుకు కృషి చేస్తాం" అన్నారు. మాకు ఈ ఆర్థిక సహాయం చేసిన జిల్లా ఎస్పీ మేడం గారికి, నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు,నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యం ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎస్పీ గారికి మరియు నవీన్ జ్యూవెలర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రోత్సాహం పొందుతున్న విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు

1)పి శ్రీనివాస్ నర్సింలు, (ప్రస్తుతం చదువుతున్నాడు)
2)రాజేశ్వర్, (ప్రస్తుతం చదువుతున్నది)
3)శివకుమార్ ఎల్ భూమన్న, (ప్రస్తుతం చదువుతున్నాడు)
4)మాసం సాత్విక్ మాసం కిరణ్, (ప్రస్తుతం చదువుతున్నాడు
5)ఆర్ లావణ్య గణపతి, (ప్రస్తుతం చదువుతున్నది)
6)జాదవ్ దివ్య శ్యాం నాయక్ (ప్రస్తుతం చదువుతున్నది)
7)ఎన్ శిల్ప భాగ్యలక్ష్మి, (ప్రస్తుతం చదువుతున్నది)
8)జె స్మిత దిలీప్ (ప్రస్తుతం చదువుతున్నది)
9)కే చరణ్ సాగర్ (ప్రస్తుతం చదువుతున్నాడు)
10)ఆర్ వర్ష శ్రీనివాస్ (ప్రస్తుతం చదువుతున్నది)
11)ఏ సాయి సృజన్ రవి (ప్రస్తుతం చదువుతున్నాడు)
12)దినేష్ కిష్టయ్య (ప్రస్తుతం చదువుతున్నాడు)
13)ఎం గంగామణి సురేందర్ (ప్రస్తుతం చదువుతున్నది)
14)డి రాకేష్ లక్ష్మణ్ (ప్రస్తుతం చదువుతున్నాడు)
15)ఎండి అయాన్ ఖాన్ అలీం ఖాన్ (ప్రస్తుతం చదువుతున్నాడు)
16)ప్రణీత్ కుమార్ వెంకటరావు
17)జి అశ్విని రమే ష్ (ప్ర స్తుతం చదువుతున్నది)
18)కే ఆనంద్ జగదీష్ (ప్రస్తుతం చదువుతున్నది)
19)ఐశ్వర్య రమాదేవి (ప్రస్తుతం 20) అనన్య సంతోష్ (ప్రస్తుతం

## నేడు రేపు జరగబోయే గ్రామపంచాయతీ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి అలువాల యాదగిరి



**నమస్తే భారత్ :-మరిపెడ :**ఈనెల 24- 25వ తేదీల్లో గార్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి అల్వాల యాదగిరి పిలుపునిచ్చారు ఈరోజు మరిపెడ మండల కేంద్రంలో సంఘం అధ్యక్షులు ఆలేటి హుసేన్ అధ్యక్షతనజరిగిన మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి అలవాల యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రమహాసభలకు మానుకోట జిల్లాలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ మాసభలో గత మూడు సంవత్సరాల ఉద్యమ పోరాటాల సమీక్షను జరుపుకొని కార్మికుల సమస్యల పట్ల విజయాలు అపజయాలు చర్చించుకుని రాబోయే మూడు సంవత్సరాలకు కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనం బోనస్ పిఎఫ్ లాంటి సాధించుకోవడం కోసం ఎలాంటి ఉద్యమాలు ఎలాంటి పోరాటాలు చేయాలని ఈ మహాసభ రెండు రోజులపాటు గార్ల మండలాన్నివేదిక చేసుకుని సమస్యల సాధనంగా వాటి పరిష్కారం మార్గం కోసం దోహద పడుతుందని వారన్నారు ఈ మహాసభకు సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం మరియుజిల్లా నాయకత్వం పాల్గొని మాట్లాడుతారని వారన్నారు కనుక గార్లలో జరగబోయే గ్రామపంచాయతీ మహా ర్యాలీలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం యాకయ్య సహాయ కార్యదర్శి గంగుల మహేష్ కోశాధికారి వేణుగోపాల చారి గౌరవ సలహాదారులు బి నరేష్ హఫీద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలుఅభినందనీయం



**నమస్తే భారత్ :-తొర్రూరు :** చిన్నారులు,బాలింతలు, గర్భిణీలకు అంగన్వాడీ సెంటర్లలో మెరుగైన సేవలు అందించాలని సిడిపిఓ కె.కమలాదేవి అన్నారు. మండలంలోని. కిష్టాపురం, మాటేడు ,పోలేపల్లి గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లను గురువారం సెక్టార్ సూపరవైజర్ తో పాటుగా ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం రికార్డులు,వంటలు,కోడి గుడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా తల్లుల సమావేశం లో మాట్లాడుతూ..తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా,పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు,వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి,పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణుల్లో రక్త హీనత, బలహీనంగా ఉండి పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంగా ఉంటునా ్నరన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పోషకహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలోసూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య,తీన్మార్ మల్లన్నలు రాజీనామా చేయాలి



నమస్తే భారత్ :-తొర్రూరు :తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు చట్ట ప్రకారంగా 42 శాతానికి పైగా రిజర్వేషన్లు సాధించాలంటే బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ శాసనమండలి సభ్యుడు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న లు తమ పదవులకు రాజీనామా చేయాలని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు చేసిన ఉద్యమాల్లో ఈ రాజీనామాల అంశం బాగా ప్రభావితం చేసి, ప్రభుత్వాలపై తీవ్ర వత్తిడి పెంచిందని, తద్వారా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని,అలాగే బీసీల రిజర్వేషన్లను సాధించుకోవాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో మొదటి విడతగా ఈ ఇద్దరి రాజీనామాల అస్త్రాన్ని ప్రయోగిస్తే అనుకూలమైన ఫలితం రావచ్చని ఆశాభావం వ్యక్తంచేశారు.బీసీలకు రాజ్యాధికారాన్ని సాధించాలనే ఉద్దేశంతో ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీని స్థాపించి, ఆ దిశగా పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న మరియు బీసీల హక్కుల సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తున్నామని, బీసీలకు అన్ని రంగాల్లో తగిన న్యాయం చేకూర్చడం కోసమే నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పుకుంటున్న బీసీ నాయకుడు, బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యలు తమ పదవులకు రాజీనామా చేస్తే, ఇటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చి, రాజకీయ లబ్ధి పొందిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పైనా, అటు రిజర్వేషన్లను ఇవ్వగలిగే స్థాయిలో ఉన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం,మోడీ, అమిత్ షాల పైనా వత్తిడి పెంచవచ్చని అన్నారు.వర్తమాన,
భవిష్యత్తు బీసీ తరాల బాగుకోసం ఈ ఇద్దరు నాయకులు రాజీనామా చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న బీసీలకు రిజర్వేషన్ల పెంపు ఉద్యమాన్ని ఉధృతం చేసినప్పుడే ప్రభుత్వాలు దిగివ స్తాయని అన్నారు.బీసీల అభివృద్ధే తమ ధ్యేయమని చెప్పు కు ంటున్న ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్నలు
తమ జాతి బీసీల అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం తమ పదవులను త్యాగం చేయా లని డిమాండ్ చేశారు.నేడు హైదరాబాద్ లోని ఇందిరా పా ర్క్ వ ద్ద బీసీ ఇంటలెక్షువల్ ఫోరం తరఫున నిర్వహించే మహా ధర్నా కు రాష్ట్ర నుండి భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కవాడిగూడ డివిజన్ ముషీరాబాద్ అసెంబ్లీ మహంకాళి జిల్లాలో యాదవుల సదర్ సమ్మేళనం వైభవంగా

- బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్







నమస్తే భరత్:- హైదరాబాద్ :ముషీరాబాద్ నియోజకవర్గంలో మహంకాళి జిల్లా కావడిగూడ డివిజన్లో సదర్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయడం జరిగింది కావున ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీ సలంద్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గగన్ మహల్, దోమలగూడ ప్రాంతంలో జరిగిన యాదవుల సదర్ సమ్మేళనం అశేష యాదవ సమాజ సభ్యుల హాజరుతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి ప్రధాన అతిథులుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగొని భరత్ గౌడ్ రాజ్యసభ సభ్యులు శ్రీ అనిల్ కుమార్ యాదవ్ యాదవ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు. సదర్ ఉత్సవంలో కవాడిగూడ కార్పొరేటర్ శ్రీమతి రచన శ్రీ గాంధీనగర్ కార్పొరేటర్ శ్రీమతి పావని వినయ్ కుమార్ స్థానిక నాయకులు పి.ఎన్. చారి, పరిమల్ కుమార్, సలంద్రి దిలీప్ యాదవ్,
వెంకటేశ్, సురేష్ ముదిరాజ్, జమాల్‌పూర్ నందు మహేందర్ బాబు అలాగే రాగం రవి కుమార్, దన్ రాజ్, కృష్ణ హరి, సూర్యనారాయణ గౌడ్, లింగం గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ టిఫిన్, సత్యనారాయణ, రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా సికింద్రాబాద్ జిల్లా పార్టీ కార్యకర్తలు మరియు యాదవ్ సంఘాలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పప్పు దినుసులను ఇలా తినండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు



కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు ఇలా మనకు అనేక రకాల పప్పు దినుసులు అందుబాటులో ఉన్నాయి. అయితే పోషకాహార నిపుణులు పప్పు దినుసులను పోషకాలకు గనిగా చెబుతుంటారు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పప్పు దినుసుల్లో ఉంటాయి. వీటిని తినడం వల్ల క్యాలరీలు పెద్దగా లభించవు. కానీ పోషకాలు అనేకం లభిస్తాయి. ముఖ్యంగా ప్రోటీన్లను పెద్ద ఎత్తున పొందవచ్చు. ఇవి మనకు శక్తిని అందిస్తాయి. పప్పు దినుసుల్లో ప్రోటీన్లతోపాటు ఫైబర్, జింక్, ఐరన్, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు లభిస్తాయి. కనుక పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే పప్పు దినుసులను పోషకాహార నిపుణులు సూచించినట్లు తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.పప్పు దినుసులను కొందరు డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తింటారు. ఇలా అసలు తినకూడదు. వీటిని వేర్వేరుగా తినాల్సి ఉంటుంది. అలాగే కనీసం గంట గ్యాప్ ఇచ్చి తింటే మంచిది. లేదంటే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. పైగా గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి. అలాగే పప్పు దినుసులను నానబెట్టి తింటే అధిక మొత్తంలో పోషకాలు లభిస్తాయి. సోయా జాతికి చెందిన గింజలను అయితే మొలకెత్తించి తింటే మంచిది. పప్పు దినుసులను అన్నంతో అయితే 1/3వ వంతు తినాల్సి ఉంటుంది. అంటే తినే అన్నంలో పప్పు దినుసులు 33 శాతం మేర ఉండాలి. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలను పొందవచ్చు. అలాగే షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇక చిరు ధాన్యాలతో పప్పు దినుసులను తింటే రెండింటినీ సమాన భాగాల్లో కలిపి తినాలి. అంటే చిరు ధాన్యాలను ఎంత తింటే పప్పు దినుసులను కూడా అంతే మొత్తంలో తినాలన్నమాట. ఈ విధంగా పప్పు దినుసులను తింటే పోషకాలను సరిగ్గా పొందవచ్చు.కనీసం 5 రోజులు అయినా..ఒక పప్పు దినుసులను ప్రతి రోజూ తిన్నా వచ్చే నష్టమేమీ ఉండదు. కానీ చాలా మంది రోజూ పప్పేనా అని పెదవి విరుస్తారు. వాస్తవానికి మన శరీరానికి పప్పు దినుసులు ఎంతో మేలు చేస్తాయి. కనీసం వారంలో 5 రోజులు అయినా సరే పప్పు దినుసులను తింటే మంచిది. భిన్న రకాల పప్పు దినుసులను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. పప్పు దినుసులను రోజూ కూరగానే కాక ఒకసారి ఉడకబెట్టి, ఒకసారి మొలకలుగా, ఒకసారి సలాడ్ రూపంలో తినాలి. దీని వల్ల పప్పు దినుసులను రోజూ తింటున్నామన్న భావన కలగదు. ఇలా తింటే జీర్ణాశయంపై కూడా ఒత్తిడి పడదు. పైగా జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.అనేక లాభాలు..పప్పు దినుసులను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను పొందవచ్చు. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. అనేక లాభాలను అందిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పప్పు దినుసుల్లో అనేక రకాల ఫైటో కెమికల్స్, సాపోనిన్స్, టానిన్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ముఖ్యంగా క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. పప్పు దినుసులను రోజూ తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. అలాగే అధిక బరువును సైతం తగ్గించుకోవచ్చు. ఇలా పప్పు దినుసులను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఏయే రకాల కూరగాయల జ్యూస్‌లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసా



మనం రోజువారి ఆహారంలో భాగంగా అనేక రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను కూరలుగా చేసుకుని తింటుంటాం. ఇందులో భాగంగానే అనేక రకాల కూరగాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా తమకు నచ్చిన లేదా అందుబాటులో ఉన్న కూరగాయలు లేదా ఆకుకూరలనే తరచూ తింటుంటారు. అయితే కూరగాయలను పచ్చిగా కూడా తినవచ్చు. కూరగా చేసి తినడం కన్నా కొన్ని రకాల కూరగాయలను పచ్చిగా తింటేనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కూరగాయలను నేరుగా అలా పచ్చిగానే తినేకంటే వాటిని జ్యూస్‌లా తయారుచేసి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కూరగాయలను పచ్చిగా తినడం కొందరికి కష్టమవుతుంది. అలాంటి వారు వాటితో జ్యూస్ తయారు చేస్తే చాలా సులభంగా తాగవచ్చు. ఇక ఒక్కో రకమైన కూరగాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనకు భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.మనకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో టమాటాలు ఒకటి. టమాటాలను నేరుగా అలాగే పచ్చిగా తినవచ్చు. కానీ జ్యూస్ చేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది. రోజూ చాలా సులభంగా తాగవచ్చు. టమాటా జ్యూస్‌ను రోజూ తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. టమాటా జ్యూస్‌ను తాగడం వల్ల శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. షుగర్, కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ జ్యూస్ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. అధిక బరువు సులభంగా తగ్గవచ్చు. జీర్ణ సమస్యలు ఉండవు. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.పాలకూర, క్యాబేజీ..పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. హైబీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. దీని వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలకు బలం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రక్తహీనత తగ్గుతుంది. అలాగే రోజూ క్యాబేజీ జ్యూస్‌ను కూడా సేవించవచ్చు. దీని వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. చర్మం సురక్షితంగా ఉంటుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.కొత్తిమీర, బీట్ రూట్..చిలగడ దుంపలను రోజూ నేరుగా తినవచ్చు. జ్యూస్‌గా తయారు చేసి కూడా తాగవచ్చు. ఈ జ్యూస్‌ను తాగితే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అధిక బరువును తగ్గించుకోవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ, కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. అల్సర్లు ఉన్నవారికి ఔషధంగా పనిచేస్తుంది. అలాగే రోజూ కొత్తిమీర జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఇది రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చేస్తుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. అలాగే బీట్ రూట్ జ్యూస్‌ను కూడా రోజూ సేవిస్తుండవచ్చు. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి



నమస్తే భారత్ :-తొర్రూరు :కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని హైదరాబాద్ లెప్రసీ క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హైదరాబాద్ నల్లకుంటలోని ప్రభుత్వ హైదరాబాద్ లెప్రసీ క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత, జూనియర్ మెడికల్ ఆఫీసర్ సుష్మ లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ.కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చున్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చున్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందనాదేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్,డాక్టర్ మానస, సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి,పిడిఎంఓ,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



నమస్తే భారత్ :-తొర్రూరు :విద్యార్థినీలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఉన్న స్నేహ నివాస ఆశ్రమంలో విద్యార్థినీలకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, నోట్ బుక్స్ లు,సానిటరీ నాప్కిన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఆశ్రమంలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. సేవా తరుణి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మొక్కజొన్నలు మార్కెట్ లో కొనుగోలు చేయాలి




నమస్తే భారత్ :-తొర్రూరు :రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్నలను ప్రభుత్వం మార్కెట్ లో కొనుగోలు చేయాలని అఖిలభారత రైతు కూలి సంఘం (ఎఐకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల సాయన్న డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్నలను మార్కెట్ లో కొనుగోలు చేయకపోవడంతో దళారులు రైతులు ఆరబోసిన జొన్నలను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని,దళారులు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపి ంచారు.వ్యవసాయ మార్కెట్ లో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు సమయానికి యూరియా దొరకక దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్ గౌడ్



నమస్తే భారత్ :-తొర్రూరు :ట్రస్మా ఆర్గనైజింగ్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాకాంతం గౌడ్ తెలిపారు. గతంలో రమేష్ గౌడ్ చేసిన సేవలను గుర్తించి ట్రస్మా సమావేశంలో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.రమేష్ ప్రస్తుతం వికాస్ ఉన్నత పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ట్రస్మా జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు. అనంతరం ఎన్నికైన రమేష్ ను గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాయపల్లి యాకయ్య గౌడ్,దీకొండ శ్రీనివాస్ గౌడ్,జలగం శ్రీనివాస్ గౌడ్,బాలగాని నరసయ్య గౌడ్, కొండం జనార్దన్ గౌడ్, చిరగాని రమేష్ గౌడ్, పులి ముత్తిలింగం గౌడ్,అనేపురం వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు దేవేందర్ రెడ్డి,నరేష్ రెడ్డి, రవీంద్రనాథ్ లు అభినందించారు.


మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
శుక్రవారం, అక్టోబర్ 24, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు



**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్‌రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ.(గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు. అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ.జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# కత్తులు పట్టేవాడికి కంప్యూటర్ ఏం తెలుసు.. జగన్‌పై ఎంపీ ఫైర్




**విశాఖపట్నం, అక్టోబర్ 23:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే స్క్రిప్ట్ ప్రసంగం చూశామని... అన్నీ అవస్తవాలే మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజలతో పాటు దేశవిదేశాల్లో ఉన్న వారు తలదించుకునేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ ఆన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటర్‌పై ఆయన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని మండిపడ్డారు. కత్తులు పట్టుకున్నవాడికి... కంప్యూటర్ కోసం ఏమి తెలుసని ప్రశ్నించారు. 'డేటా సెంటర్‌కు మీరు శంకుస్థాపన చేస్తే... మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేదు' అని ఎంపీ నిలదీశారు.విశాఖకు డేటా సెంటర్ రావడం జగన్‌కు ఇష్టం ఉందా? లేదా?చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు... చంద్రబాబును ఘోరంగా అవమానించారన్నారు. జగన్‌లాగా వన్ టైమ్ సీఎం కాదని... చంద్రబాబు నాలుగు సార్లు సీఎం అయ్యారని తెలిపారు. హైదరాబాద్ అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు అని అక్కడ అభివృద్ధి బాబు చలవే అని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ఇటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అటు బీఆర్ఎస్ నేతలు ఒప్పుకుంటున్నారని తెలిపారు. పరిపాలన రాజధాని పేరుతో వైసీపీ నేతలు విశాఖను దోచుకున్నారని.. ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి ఏపీకి పెట్టుబడులు వస్తుంటే... రావద్దని జగన్ మోహన్ రెడ్డి, ఆయన టీమ్ మెయిల్స్ పెడుతున్నారని మండిపడ్డారు. మద్యంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లలో విశాఖ డీఐజీ తనిఖీలు



**అమరావతి, అక్టోబర్ 23:** వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు.ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

# విజయవాడ ఎంపీపై ఎమ్మెల్యే కొలికపూడి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** వివాదస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచే తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌ఈసారి సొంత పార్టీకి చెందిన ఎంపీపై అవినీతి ఆరోపణలు చేసి కలకలం సృష్టించాడు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని రూ. 5 కోట్లు డిమాండ్ చేయగా వివిధ రూపాల్లో వాటిని అందజేసినట్లు వాట్సప్‌లో బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను బహిర్గతం చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనం రేకెత్తిస్తుంది.రూ.60లక్షలను తన అకౌంట్ నుంచి, మిగతావి ఎంపీ పీఏ మోహన్‌కు తన స్నేహితులు అందజేశారని ఆరోపించారు. ఈ విషయంలో నిజం గెలవాలి.. నిజమే గెలవాలంటూ పోస్టు చేశారు. అయితే కొలికపూడి అబద్దాలు ఆడుతున్నారని ఎంపీ చిన్ని ఖండించారు. తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని స్పష్టం చేశారు. తానేంటో విజయవాడ ప్రజలకు తెలుసని అన్నారు. కొలికపూడి గతంలో తనను దేవుడిగా పోల్చి నేడు దయ్యంగా వర్ణిస్తుండడాన్ని తప్పుబట్టారు.కాగా ఇరువురి మధ్య వివాదంపై టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించింది. కొలికపూడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇరువురితో శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వీరిద్దరు వివాదాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు



**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామజగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి



**అమరావతి, అక్టోబర్ 23:** నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. ఇందుకోసం నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు.గురువారం) మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరు గైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ తెలిపారు.15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొ ందించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి, పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు.నిధుల వినియో గం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# భారీ వర్షాలు అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 23:** దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్ నిర్లక్ష్యంపై చర్యలు తప్పవ్



**అనంతపురం:** విస్తృతస్థాయి సమవేశానికి పూర్తి సమాచారంతో కాకుండా నిర్లక్ష్యంగా వస్తే చర్యలు తప్పవని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి పరిధిలోని సొసైటీల సీఈఓలు, బ్యాంకుల అధికారులు, ఉద్యోగులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మండలంలోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పీఏసీఎస్‌ల పాలకవర్గం, సంఘం సిబ్బంది, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ హాజరయ్యారు. సొసైటీల సీఈఓలు తమ పరిధిలోని రైతులు, రుణాలు, ఇతరత్రా వాటి గురించి తెలియజేశారు. ఇందులో కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లికి సంబంధించిన అధికారులు సరైన వివరాలు వెల్లడించకపోవడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు కూడా అధికారులు నిబంధనలు అంటూ అడ్డు చెబుతున్నారని పలువురు సొసైటీల చైర్మన్లు ప్రస్తావించారు.వైసీపీ హయాంలో అక్రమంగా ఇచ్చిన రుణాలపై విచారణ చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముట్టిమండుగు కేశవరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో అనువుగాని చోట గోదాములు కట్టారన్నారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే వాటిని నిర్మించారన్నారు. అవన్నీ బ్యాంకులకు భారంగా మారాయన్నారు. కొండగుట్టల్లో కడితే వాటిని ఎలా వినియోగించుకోవాలో అర్థంకావట్లేదన్నారు. త్వరలోనే వన్‌టైం సెటిల్‌మెంట్ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, రాప్తాడు నియోజకవర్గంలోని సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పాములరాయి రఘు, కృష్ణమోహన్ చౌదరి, నరసింహులు, నెట్టెం వెంకటేశ్వర్లు, ముత్యాలు, గోపాల్, లింగన్న, బ్రహ్మానందరెడ్డి, కన్వీనర్లు జింకా సూర్యనారాయణ, కొండప్ప, శ్రీనివాసులు, ముత్యాలురెడ్డి, సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, సుధాకర్‌నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# భోగాల కోసం రుషికొండ ప్యాలస్ కట్టించుకున్న పెద్ద మనిషి జగన్



**అమరావతి, అక్టోబర్ 23:** సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు.ఇక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..' తాను చేసే నకిలీ మద్యం వ్యవహారంతో తనకు సంబంధం లేదని జగన్ బుకాయిస్తాడు. తనకు సంబంధం లేని గూగుల్ అంశంలో తానే క్రెడిట్ దక్కించుకునేలా మాట్లాడుతున్నాడు. డ్రాయర్ల కంపెనీని వెళ్లగొట్టిన వ్యక్తి డేటా కంపెనీ తెచ్చారట. ఇలాంటివి మాటలు చెప్పుకోవడానికైనా సిగ్గుండాలి, మాట్లాడ్డానికైనా జగన్ బుద్ధి ఉండాలి. డేటా సెంటంఅంటే దానికేం సీన్ లేదు. అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయిస్తారు. మళ్లీ దాన్ని రాష్ట్రానికి తానే తీసుకొచ్చానని అంటాడు. అప్పట్లో కియా కార్ల కంపెనీని తెచ్చింది.. తన తండ్రేనని, ఇప్పుడు గూగుల్ సంస్థను తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడు. గూగుల్ సంస్థనైనా తాడేపల్లి ప్యాలెస్ గూట్లో పెట్టేసే ఇంటర్నేషనల్ నేరస్తుడు జగన్. పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజాధనాన్ని గుటుక్కుమని మింగిన జగన్... గూగుల్ తెచ్చారా...ఇక మద్యం విషయంలోనూ జగన్ అనేక అసత్య మాట్లాడారు.సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. జనార్దన్ రావు–జోగి బంధం బయటపడిన తర్వాత కూడా ఇంకా అవాకులు చవాకులు పేల్చుతున్నారు. జోగి–జనార్దన్ రావు కాంబినేషనులో నకిలీ మద్యాన్నితయారు చేయించింది చాలక... ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?. క్యూఆర్ కోడ్ తో వాస్తవాలేంటో తెలుసుకోండంటే... డైవర్షన్ అంటావేంటి జగన్. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ దుకాణదారులే కాదు... వినియోగదారులు కూడా స్కాన్ చేసుకోవచ్చు. కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. భోగాల కోసం రుషికొండ ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి... భోగాపురం ఎయిర్ పోర్టు గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంది. ఇన్నాళ్లూ జగన్ సగం పిచ్చొడనుకున్నాం.. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలను చూస్తే...పూర్తి గా పిచ్చోడు అని తెలిసింది' అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅన్నారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

శుక్రవారం,
అక్టోబర్ 24, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# వన్డేలకు రిటైర్మెంట్‌పై విరాట్ హింట్ ఇచ్చాడా



ఆస్ట్రేలియా పర్యటనలో రన్ మిషన్ విరాట్ కోహ్లీ పరుగులు చేసేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచుల్లోనూ పరుగులు చేయకుండానే అవుటయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తర్వాత తొలిసారిగా మళ్లీ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన కోహ్లీ.. మూడు వన్డేల సిరీస్‌లోని తొలి రెండు మ్యాచుల్లో విఫలమయ్యాడు. అడిలైడ్‌లో జరిగిన వన్డేలో కోహ్లీ అవుట్ అయ్యాక పెవిలియన్‌కు తిరిగి వస్తున్న సమయంలో ప్రేక్షకులకు అభిమానం చేశాడు. దాంతో కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే చర్చ మొదలైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే అంశంపై చర్చ సాగుతున్నది.వాస్తవానికి 2027లో జరిగే ఐసీసీ వరల్డ్ కప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని విరాట్ భావిస్తున్నాడు. అయితే, ఆస్ట్రేలియాతో జరిగిన రెండు వన్డేల్లోనూ ఖాతా తెరవకుండానే అవుటయ్యాడు. తన వన్డే కెరీర్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ డకౌట్ అవడం ఇదే తొలిసారి. అడిలైడ్ కోహ్లీ రికార్డు బాగుంది. అయితే, ఈ సారి మాత్రం భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన టీమిండియా పవర్ ప్లేలో రెండు వికెట్లు కోల్పోయింది. జేవియర్ బార్ట్‌లెట్ తన రెండో ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను.. ఆ తర్వాత కోహ్లీని పెవిలియన్‌కు పంపాడు. బార్ట్‌లెట్ అప్పీల్ చేయగా.. అంపైర్ కోహ్లీని అవుట్‌గా ప్రకటించారు.విరాట్ డీఆర్ఎస్‌కు వెళ్లాలని భావించగా.. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్ డీఆర్ఎస్ వద్దని చెప్పాడు. రోహిత్ సలహా మేరకు విరాట్ పెవిలియన్ వైపు కదిలాడు. దాంతో అభిమానులు అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే, డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగి వస్తున్న సమయంలో చేయి ఊపుతూ ప్రేక్షకుల శుభాకాంక్షలు స్వీకరించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో కోహ్లీ అవుట్ అయిన తర్వాత పెవిలియన్‌కు వచ్చే సమయంలో చేయి పైకెత్తి ప్రేక్షకులకు అభివాదం చేశాడు. దాంతో పలువురు కోహ్లీ రిటైర్మెంట్‌కు ముడిపెడుతున్నారు. రిటైర్మెంట్ గురించి హింట్ ఇచ్చాడంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. విరాట్ ఇప్పటికే టీ20 క్రికెట్‌తో పాటు టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డేల్లో కొనసాగుతున్నాడు.

# వన్డేల్లో రోహిత్ శర్మ 59వ హాఫ్ సెంచరీ

అడిలైడ్ : ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో ఓపెనర్ రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ చేశాడు. అడిలైడ్ పిచ్‌పై అతి కష్టంగా పరుగులు రాబడుతున్నాడు. వన్డేల్లో రోహిత్ శర్మకు ఇది 59వ అర్ధ శతకం కావడం విశేషం. రోహిత్ హాఫ్ సెంచరీలో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. మూడో వికెట్లకు శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో కేవలం 8 రన్స్‌కే నిష్క్రమించిన రోహిత్.. అడిలైడ్ పిచ్‌పై నిలదొక్కుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. ఆరంభంలో ఆసీస్ బౌలర్లు తన స్పీడ్ బంతులతో వణుకుపుట్టించినా.. రోహిత్ మాత్రం నిలకడగా స్కోరు బోర్డును పరుగెత్తించాడు. భారీ ఇన్నింగ్స్ దిశగా రోహిత్ తన బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తాజా సమాచారం ప్రకారం ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఇండియా.. 25 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 106 రన్స్ చేసింది. రోహిత్ 56, శ్రేయాస్ 39 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.




# రెండో వన్డేలోనూ భారత్ ఓటమి



అడిలైడ్ వేదికగా గురువారం) భారత్‌తో జరిగిన రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 46.2 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా 265 పరుగులు చేసి ఘన విజయం సాధిం చింది. మాథ్యూ షార్ట్(74), కూపర్ కోనోలీ(61లి), మిచెల్ ఓవెన్(36) లు ఆసీస్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఇక భారత్ బౌలర్లలో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్ష్ దీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీశారు. సిరాజ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (73), శ్రేయస్ అయ్యర్ (61) అర్ధ శతకాలు చేయగా.. అక్షర్ పటేల్ (44) రాణించాడు. శుభ్‌మన్ గిల్ (9), కేఎల్ రాహుల్ (11) విఫలం కాగా.. విరాట్ కోహ్లీవరుసగా రెండో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. వాషింగ్టన్ సుందర్ (12), నితీశ్ రెడ్డి (8) రాణించలేకపోయారు. గిల్, కోహ్లీ ఒకే ఓవర్లో ఔటవడంతో భారత్ 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ మూడో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం (136 బంతుల్లో) నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. చివర్లో టెయిలెండర్లు హర్షిత్ రాణా (24లి), అర్ష్‌దీప్ సింగ్ (13) మెరవడంతో భారత్ 264 పరుగులు చేసింది. ఇక మూడు వన్డేల సిరీస్ లో ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సిరీస్‌కోల్పోయింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత్ ఓడిన సంగతి తెలిసిందే. ఇక చివరి మ్యాచ్ అక్టోబర్ 25(శనివారం) జరగనుంది

# దక్షిణాఫ్రికాతో సిరీస్



పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం తిరిగి జాతీయ టీ20 జట్టులో చోటు సంపాదించాడు. గతేడాది డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటన తర్వాత బాబర్‌ను టీ20 జట్టులోకి తీసుకోలేదు. ఆసియా కప్‌లో పాక్ ఘోర వైఫల్యం తర్వాత సెలెక్టర్లు బాబార్ వైపు మొగ్గు చూపారు. అయితే, ఇటీవల వన్డే కెప్టెన్సీ నుంచి తప్పుకున్న వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్‌కు మాత్రం టీ20 జట్టులో చోటు దక్కలేదు. త్వరలోనే టీ20 ప్రపంచకప్ జరుగనున్న విషయం తెలిసిందే. క్రమంలో బాబర్‌కు పీసీబీ జట్టులోకి తీసుకుంది. దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్, శ్రీలంక-జింబాబ్వేతో స్వదేశంలో జరగనున్న ముక్కోణపు సిరీస్ కోసం పాకిస్తాన్ జట్టును ప్రకటించింది.శ్రీలంక, దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగే సిరీస్‌కు కెప్టెన్‌గా సాహీన్ అఫ్రిది నాయకత్వంలో వన్డే జట్టును ప్రకటించింది. రెండు వన్డే సిరీస్‌లకు రిజ్వాన్‌ను వికెట్ కీపర్‌గా కొనసాగించారు. పాకిస్తాన్ మొదట దక్షిణాఫ్రికాతో మూడు టీ20లు ఆడుతుంది. ఆ తర్వాత వన్డే సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాల్గొంటుంది. పాక్ వేదికగా టీ20 ముక్కోణపు సిరీస్ నుంచి ఆఫ్ఘనిస్తాన్ తప్పుకున్న విషయం తెలిసిందే. నవంబర్ 17 నుంచి మొదలయ్యే ఈ టోర్నీలో ఈ టీ20ల్లో సల్మాన్ ఆఘా స్థానంలో కెప్టెన్‌గా లెగ్ స్పిన్నర్ షాదాబ్ ఖాన్‌ను తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఆసియా కప్‌లో పేలవమైన ప్రదర్శన నేపథ్యంలో సెలెక్టర్లు ఆఘానే కొనసాగించాలని నిర్ణయించారు. షాదాబ్‌ను టీ20 జట్టులోకి కూడా తీసుకోలేదు.పాక్ టీ20 జట్టు : సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, బాబర్ అజామ్, ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ వసీం జూనియర్, మొహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిక్.రిజర్వ్ ప్లేయర్స్ : ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, సుఫియాన్ మోకిమ్.పాక్ వన్డే జట్టు : షాహీన్ షా అఫ్రిది (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫైసల్ అక్రమ్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హాసిబుల్లా, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్, వ రిజ్వాన్, మహ్మద్ సజీమ్, జిహ్మద్‌కేస్, అయూబ్, సల్మాన్ అలీ అఘా.

# 26 వేల మార్క్ దాటిన నిఫ్టీ సూచీలకు భారీ లాభాలు



అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు దేశీయ సూచీల్లో జోష్ నింపాయి. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే సూచనలు, భారత్ ఎగుమతులపై అమెరికాలో సుంకాలు 50 నుంచి 15 శాతానికి దిగి వస్తాయనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని పెంచాయి. దీంతో గురువారం దేశీయ సూచీలు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పరుగులు పెట్టిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి. గత సెషన్ ముగింపు (84, 426)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 600 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కూడా అదే జోష్‌ను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 750 పాయింట్ల లాభంతో 85, 176 వద్ద కొనసాగుతోంది. 85 వేల మార్క్‌ను దాటేసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 212 పాయింట్ల లాభంతో 26, 080 వద్ద కొనసాగుతోంది. 26 వేల మార్క్‌కు పైన చలిస్తోంది సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, ఇన్ఫోసిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . మనప్పురం ఫైనాన్స్, ఎన్ఎమ్‌డీసీ, డిక్సన్ టెక్నాలజీస్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 518 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.89గా ఉంది.

# పండుగ సీజన్‌లో ఎక్కువ ఫోన్లు అమ్మింది ఈ కంపెనీయే



ఈ ఏడాది జులై-సెప్టెంబర్ మధ్య భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా వృద్ధిని నమోదు చేసింది. ఓమ్డియా నివేదిక ప్రకారం.. ఈ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్స్ షిప్‌మెంట్స్ 3శాతం పెరిగి 48.4 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. వీవో 9.7 మిలియన్ యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఆ తర్వాత శామ్‌సంగ్ 6.8 మిలియన్ యూనిట్లతో (14శాతం), షియోమి, ఒప్పో ఒక్కొక్కటి 6.5 మిలియన్ యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ 4.9 మిలియన్ యూనిట్లతో ఐదోస్థానంలో ఉంది. భారత్‌లో త్రైమాసిక అమ్మకాలను 10శాతం వాటా సొంతం చేసుకున్నది. చిన్న నగరాల్లో ఆపిల్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు గణనీయమైన పెరిగాయని నివేదిక పేర్కొంది. పాత ఐఫోన్ మోడళ్లపై ఆఫర్లు, డిస్కౌంట్‌లు వినియోగదారులు కొత్తవి ఫోన్లు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాయని నివేదిక చెప్పింది.పండుగ సీజన్‌కు ముందు కంపెనీలు మార్కెట్లోకి పెద్ద ఎత్తున కొత్త స్టాక్‌ను పంపాయి, క్యాష్ రివార్డ్, గోల్డ్ కాయిన్స్, బైక్‌లు, ట్రిప్‌ల పేరుతో రిటైలర్లు ఆఫర్స్ ప్రకటించడంతో అమ్మకాలు పెరిగాయి. జీరో డౌన్ పేమెంట్స్, ఈఎంఐలు, బండిల్డ్ ఆఫర్లు వంటి స్కీమ్స్‌తో కస్టమర్లను రిటైలర్లు ఆకర్షించారు. అయితే, ద్రవ్యోల్బణం, ఉద్యోగ అనిశ్చితి కారణంగా పట్టణ వినియోగదారులు ఇప్పటికీ తమ ఫోన్లను అప్‌గ్రేడ్ చేయడం వాయితా వేసుకున్నట్లుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఇది వచ్చే త్రైమాసికంలో ఇన్వెంటరీ పెరుగుదలకు దారితీసే అవకాశం ఉందని అంచనా వేశారు. గ్రామీణ డిమాండ్ ప్రస్తుతం స్థిరంగా ఉందని, పట్టణ ప్రాంతంలో మందగమనాన్ని భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. రికవరీ బలహీనంగా ఉండడం, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండటంతో ఈ ఏడాదిలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా తగ్గుదలను నమోదు చేయొచ్చని ఓమ్డియా అంచనా వేసింది.

# ఉద్యోగాల్లో ఏఐకే పెద్దపీట



న్యూఢిల్లీ: దేశంలో ఉద్యోగ నియామకా ల ముఖచిత్రం మారిపోతోంది. ఏ రంగానికి చెందిన కంపెనీ అయినా నూతన నియామకాల విషయంలో అభ్యర్థికి కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాల్లో పట్టు ఉందా, లేదా అని చూస్తున్నట్టు ప్రపంచవ్యాప్తంగా కంపెనీలకు నియామకాల సేవలందించే 'ఇండీడ్' తాజా నివేదికలో తెలిపింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం గత నెల దేశీయ కంపెనీలు ప్రకటించిన ఉద్యోగాల్లో 11.7శాతం ఉద్యోగాలకు ఏఐ నైపుణ్యాలు కావాలని కోరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 3.5శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌తో పోల్చినా ఇది 1.1శాతం ఎక్కువ. సింగపూర్ తర్వాత భారతీయ కంపెనీలే కొత్త ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలను ఎక్కువగా చూస్తున్నట్టు ఇండీడ్ సంస్థ ఆసియా-పసిఫిక్ ప్రాంత సీనియర్ ఆర్థికవేత్త కాలమ్ పికరింగ్ చెప్పారు.టెక్‌లోనే ఎక్కువ: ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలు కోరుతున్న కంపెనీల్లో టెక్ కంపెనీలు అగ్రస్థానంలో ఉన్నాయి. డేటా అండ్ అనలిటిక్స్ ఉద్యోగుల కోసం చూస్తున్న కంపెనీల్లో 39శాతం కంపెనీలు ఏఐ నైపుణ్యాలు అడుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ అభి వృద్ధి (23శాతం), బీమా (18శాతం), శాస్త్రీయ పరిశోధన (17శాతం) కంపెనీలు తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.ఉద్యోగాలకు ముప్పే: మస్క్‌టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఉద్యోగాల్లో ఏఐ ప్రభావంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏఐ, రోబోలు భవిష్యత్‌లో మనుషులు చేసే అన్ని ఉద్యోగాలను చేస్తాయన్నారు. అపుడు పనీ పాట లేని వ్యక్తులు కూరగాయలు పెంచుకుంటూ కాలక్షేపం చేయవచ్చంటూ సోషల్ మీడియా యాప్ 'ఎక్స్,' పోస్టులో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. టీసీఎస్, యాక్సెంచర్ వంటి ఐటీ దిగ్గజాలు వేల మంది ఉద్యోగులకు తీసి వేస్తున్న సమయంలో మస్క్ పెట్టిన ఈ పోస్టు ఐటీ ఉద్యోగులను మరింత భయపెడుతోంది.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది.అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

# ‘కూలీ’ సినిమాపై ఆమిర్ ఖాన్ నెగెటివ్ కామెంట్లు చేయలేదు



తలైవర్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం కూలీ. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో నటించిన విషయం తెలిసిందే. దాహా అనే డాన్ పాత్రలో మెరిశాడు ఆమిర్ ఖాన్. అయితే ఈ పాత్రపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఆమిర్ పాత్రను ఇంకా బాగా డిజైన్ చేసి ఉంటే బాగుండేదని ఆమిర్ ఎందుకు ఈ పాత్రను ఒప్పుకున్నాడని కామెంట్లు వచ్చాయి. అయితే ఈ విమర్శలపై ఆమిర్ స్పందిస్తున్నట్లు ఒక వార్త బయటకు వచ్చింది.ఇందులో ఆమిర్ మాట్లాడుతూ.. తాను కూలీ సినిమాకు ఒప్పుకుని చాలా తప్పు చేశానని.. ఇది నా కెరీర్‌లో చేసిన అతిపెద్ద తప్పులలో ఒకటి అంటూ ఆమిర్ చెప్పినట్లు పలు వార్తలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ విషయంపై క్లారిటీనిచ్చాడు తమిళ నటుడు విష్ణు విశాల్. విష్ణు విశాల్‌కి, ఆమిర్ ఖాన్‌కి మధ్య మంచి రిలేషన్ ఉన్న విషయం తెలిసిందే. ఆమిర్ అమ్మకి ఆరోగ్యం బాలేనప్పుడు చెన్నైకి తీసుకురాగా.. వారందరూ విష్ణు విశాల్ ఇంట్లోనే బస చేశారు. దీంతో అప్పుడే వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఏర్పడింది.అయితే తాజాగా ఆమిర్ వ్యాఖ్యలపై విష్ణు స్పందిస్తూ.. కూలీ సినిమాపై ఆమిర్ ఎటువంటి నెగిటివ్ కామెంట్లు చేయలేదు. కావాలని ఎవరో ఇలాంటి ప్రచారం చేశారు. దీనిపై ఆమిర్ కూడా ప్రెస్ నోట్ కూడా విడుదల చేశారు. కేవలం రజనీకాంత్ మీద ప్రేమతోనే ఈ సినిమాను ఆమిర్ చేసినట్లు విష్ణు తెలిపాడు.

# రెబల్‌స్టార్ ప్రభాస్ బర్త్‌డే స్పెషల్ గిఫ్ట్






పాన్ ఇండియా స్టార్ రెబల్‌స్టార్ ప్రభాస్ (అక్టోబర్ 23) తన 46వ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది ప్రభాస్ బర్త్‌డే అంటే ఫ్యాన్స్‌కి పండగే. ఈసారి కూడా అభిమానులు ఎప్పటిలానే సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అభిమానులకు పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చింది. దర్శకుడు హను రాఘవపూడితో ప్రభాస్ చేస్తున్న కొత్త చిత్రానికి ‘ఫౌజీ (%ఖీఁబయుఱ%)’ అనే టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. కొద్ది సేపటి క్రితం మేకర్స్ అద్భుతమైన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ లుక్ పవర్‌ఫుల్‌గా, వింటేజ్ వారియర్ స్టైల్‌లో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌పై ఉన్న క్యాప్షన్ చూస్తే.. “పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు (అర్జునుడు), పాండవ పక్షంలో నిలిచిన కర్ణుడు,గురువు లేకుండానే యుద్ధ కళలో నిపుణుడైన ఏకలవ్యుడు ..జన్మతః యోధుడు ఇతనే.” అని రాసి ఉంది. ఈ మాటలతోనే మేకర్స్ ప్రభాస్ పాత్రలోని యోధ స్వభావం, దేశభక్తి, తిరుగుబాటు స్ఫూర్తి ఎలా ఉండబోతుందో క్లూస్ ఇచ్చారు. ‘సీతారామం’ వంటి క్లాసిక్ లవ్ స్టోరీని తెరకెక్కించిన హను రాఘవపూడి ఈసారి యాక్షన్, ఎమోషన్‌ల మిశ్రమంగా ఉన్న ఒక ఎపిక్ వార్ డ్రామాను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ‘ఫౌజీ’లో ప్రభాస్ పాత్రలో గంభీరత, ధైర్యం, త్యాగం ఇవన్నీ ప్యాకేజీగా ఉండబోతున్నాయని అభిమానులు అంచనా వేస్తున్నారు.టైటిల్ పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మరియు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. అభిమానులు “ఇది హనూ రాఘవపూడి విజువల్ మాస్టర్‌పీస్ అవుతుంది”, “ఫౌజీ లుక్‌లో ప్రభాస్ ఫైరింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు!” అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి, ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా విడుదలైన ‘ఫౌజీ’ టైటిల్ పోస్టర్ అభిమానుల అంచనాలను ఆకాశానికెత్తింది. హను రాఘవపూడి %–% ప్రభాస్ కాంబినేషన్‌లో మరో క్లాసిక్ బ్లాక్‌బస్టర్ పుట్టబోతోందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# పాలరాతి శిల్పంలా మెరిసిన అందాల రమ్య

రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. రీసెంట్ డేస్ లో బాగా పాపులర్ అయిన భామల్లో రమ్య పసుపులేటి ఒకరు. హుషారు సినిమాతో ఈ చిన్నది మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత కొన్ని సినిమాల్లో మెరిసింది. ఈమధ్య మెయిన్ హీరోయిన్ గా మారుతి నగర్ సుబ్రహ్మణ్యం అనే అనే సినిమాలో మెరిసింది. అందం, అభినయంతో ఈ చిన్నది కుర్రాళ్లను కట్టిపడేసింది. ఇక ఇప్పుడు ఏకంగా చిరంజీవి సినిమాలో నటించే ఛాన్స్ అందుకుంది. విశ్వంభర సినిమాలో రమ్య మెగాస్టార్ చెల్లెలిగా కనిపించనుందని టాక్ వినిపిస్తుంది.అందం, అభినయంతో ఈ చిన్నది కుర్రాళ్లను కట్టిపడేసింది. ఇక ఇప్పుడు ఏకంగా చిరంజీవి సినిమాలో నటించే ఛాన్స్ అందుకుంది. విశ్వంభర సినిమాలో రమ్య మెగాస్టార్ చెల్లెలిగా కనిపించనుందని టాక్ వినిపిస్తుంది.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది.చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ.. రీసెంట్ గా ఓ బ్లాక్ బస్టర్ హిట్ కూడా అందుకుంది. ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అందం ఆమె సొంతం.. ఇప్పటికే కుర్రాళ్ళ గుండెల్లో గూడు కట్టుకుంది ఈ చిన్నది.సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుంది.సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది. రమ్య పసుపులేటి హుషారు సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుంది.అందం అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది.

# బీచ్‌లో అందాల బీభత్సం

ఇటీవల కాలంలో హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్న సంగతి తెలిసిందే. నిత్యం క్రేజీ ఫోటోషూట్లతో, గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తున్నారు. వెండితెరపై అభినయంతో అల్లాడించిన తారలు.. నెట్టింట మాత్రం గ్లామర్ అరాచకం సృష్టిస్తున్నారు. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ ఇప్పుడు బీచ్?లో అందాల బీభత్సం సృష్టిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరంటే.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది.ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది.ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ



పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. 1922 అక్టోబర్ 1న కేరళలోని కన్నూర్ లోని చెరుపూజాలో జన్మించింది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. 1922 అక్టోబర్ 1న కేరళలోని కన్నూర్ లోని చెరుపూజాలో జన్మించింది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

# ఒక్క రాత్రిలో జీరోకు వచ్చేశాం

1988లో విజయవాడలో జరిగిన కుల ఘర్షణల సమయంలో.. తమ కుటుంబం అప్పటివరకు సంపాదించిందంతా కోల్పోవడంతో ఒక్క రాత్రిలో జీరోకు వచ్చేశామనీ చెప్పాడు. ఆపై.. విజయవాడలో ఉండలేక.. తమ కుటుంబం చెన్నై చేరిందని, అక్కడి నుంచి తమ కుటుంబం కొత్త ప్రయాణం మొదలైందని వెల్లడించాడు. కింద నుంచి కష్టపడి ఒక స్థాయికి రావడం వేరు.. కానీ, అంత కష్టపడి పైకి వచ్చాక మొత్తం కోల్పోయి మళ్లీ ప్రారంభించడం వేరు అన్నాడు రామ్ పోతినేని. తన తండ్రి జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారనీ అందుకే ఆయనంటే తనకు చాలా గౌరవమనీ అన్నాడు. ఎంత కోల్పోయామనే దానికి ఆయనే ఉదాహరణ అని చెప్పాడు. విజయవాడలో తన బాల్యంలో కేవలం తన బొమ్మల కోసమే పెద్ద గది ఉండేదని, కానీ మద్రాసు వెళ్లాక.. తమ ఇల్లు మొత్తం కలిపినా.. ఆ బొమ్మల గదిలో సగమైనా లేదని వివరించాడు. అన్ని కష్టాలు ఎదురైనా.. తన తండ్రి ధైర్యంగా ముందుకే సాగారన్నారు. తనకు కొత్త ప్రదేశాలు చూడటం ఇష్టమని.. అందుకే గ్యాప్ దొరికితే ఫోన్ కూడా పక్కన పడేసి.. అలాంటి చోటుకు వెళ్లి కొన్ని రోజులు గడుపుతానని రామ్ చెప్పుకొచ్చాడు. కొత్త ప్రదేశాల్లో.. పరిచయం లేని వ్యక్తులను కలవటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని, అక్కడే మన నిజమైన విలువేంటో మనకు తెలిసి వస్తుందని రామ్ అభిప్రాయపడ్డాడు. కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు.. తనను తాను స్టూడెంట్‌ను అని చెప్పుకుని, స్థానికులతో మాట్లాడే ప్రయత్నం చేస్తానని రామ్ తెలిపాడు. ‘దేవదాసు’ సినిమా విడుదలై హిట్ అయ్యాక.. ఇకపై తీసే ప్రతి సినిమానూ మొదటి సినిమానే అనుకో .. అంటూ చిరంజీవి తనకు ఒక సలహా ఇచ్చారని రామ్ వెల్లడించాడు. ‘దేవదాసు’ చూడడానికి



వచ్చినప్పుడు రామ్‌చరణ్‌ను పరిచయం చేశారనీ ఆ సమయంలో తనకు కూడా సినీ నేపథ్యం ఉంటే బాగుండేది అనిపించిందని రామ్ ఆ నాటి అనుభవాన్ని వివరించాడు. అయితే.. సినీ నేపథ్యం ఉంటే సక్సెస్ విషయంలో చాలా ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ తర్వాత తెలిసిందని రామ్ పోతినేని పంచుకున్నాడు.

# బాక్సాఫీస్ కింగ్ కేవలం 7 సినిమాలతో రూ.5300 కోట్లకు పైగా కలెక్షన్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. ఆయన హీరో మాత్రమే కాదు.. ఆయనే ఒక పరిశ్రమ. పాన్ ఇండియా బాక్సాఫీస్ కింగ్. ఆయన పేరుతో కొన్ని వేల కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగిపోతుంటాయి. తన సినిమా విడుదలైదంటే చాలు మొదటి రోజే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రావాల్సిందే. సినిమాలో కాదు.. నిజ జీవితంలోనూ ప్రభాస్ హీరోనే. ఆయన వ్యక్తిత్వానికి సామాన్యులే కాదు.. సెలబ్రెటీలు సైతం ఫిదా అవుతుంటారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండడం ఆయనకు అలవాటే. పాన్ ఇండియా లెవల్లో ఎన్నో రికార్డ్స్ బ్రేక్ చేసిన స్టార్ హీరో.. అయినా షూటింగ్ సెట్స్ లో చిన్నపిల్లాడే. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. ఇటు సౌత్.. అటు నార్త్ ఇండస్ట్రీలో విపరీతమైన క్రేజ్ ఉన్న ఏకైక హీరో. తన కటౌట్ తో కోట్ల కలెక్షన్స్ రాబట్టే హీరో డార్లింగ్. సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ప్రభాస్ పుట్టినరోజు నేడు (అక్టోబర్ 23). ఈ సందర్భంగా గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రభాస్ త్రోబ్యాక్ ఫోటోస్, సినిమా అప్డేట్స్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే.దివంగత హీరో కృష్ణం రాజు నట వారసుడిగా సినీరంగంలోకి ఈశ్వర్ సినిమాతో అడుగుపెట్టాడు. కానీ ప్రభాస్ కెరీర్ మలుపు తిప్పిన సినిమా వర్షం. ఈ మూవీతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో సంచలనం సృష్టించాడు. తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అదరగొట్టిన ప్రభాస్.. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించాడు. డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కించిన ఈ సినిమా ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు.




Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567